ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 22 : అచ్చంపేట సాంఘికసంక్షేమ గురుకుల కళాశాలోని వాలీబాల్ అకాడమికి చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీకు ఎంపికైనట్లు శిక్షకుడు శివకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ బాలుర గురుకుల కళాశాలను సందర్శించి ఎంపికైన విద్యార్థులు ప్రవీణ్, శ్రీకాంత్, వరప్రసాద్‌లను సన్మానించారు. అనంతరం శిక్షకుడిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అం జయ్య పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న పత్తి రైతులు

కల్వకుర్తి, అక్టోబర్ 22 : పత్తి రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే కల్వకుర్తిలో సీసీఐ పత్తి కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించాలని మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యం లో రైతులు ఆర్డీవో శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. పత్తి దిగుబడి వస్తున్న నేప థ్యంలో రైతుల నుంచి దళారులు రూ.5, 6వేలకు మాత్రమే క్వింటా పత్తి కొను గోలు చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారని విన తిలో ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల నుంచి రైతులను రక్షించేందుకు ప్రభుత్వం వెంటనే సీసీఐ పత్తి కొను గోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు గోవర్ధన్ డ్డి ఇతరసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన యువకుడి కోసం గాలింపు

శంకర్ అచూకీ కోసం గాలిస్తున్న చెంచు యువకులు, కుటుంబసభ్యులు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 22 : మండలంలోని ఎర్ర పెటకు చెందిన నిమ్మల శంకర్ కోసం మంగళవారం పెంటకు చెందిన పలువురు చెంచులు అడవిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఎర్రపెంటకు చెందిన నిమ్మల శంకర్ యువకుడు నిమ్మల కృష్ణతో కలిసి సెప్టెంబర్ 28న అటవీ ఉత్పత్తులు సేకరిం చడానికి వెళ్లారు. చీకటి పడడంతో ఇద్దరూ అక్కడే నిద్రించారు. కాగా తెల్లవారు జామున నిద్రలేచి చూసే సరికి నిమ్మల శంకర్ కనిపించలేదు. స్థానిక పోలీస్‌స్టే షన్‌లో భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు చేయగా ఈ నెల 8న అధికార యంత్రాంగం కదిలి వచ్చింది. పోలీసులు, అటవీశాఖ సిబ్బంది, చెంచులతో కలిసి బృందాలుగా విడి పోయి డ్రోన్‌ల సహాయంతో చీకటిపడే వరకు గాలింపులు కొనసా గించినప్పటికీ అదృశ్య వైవ వ్యక్తి అచూకీ లభిం చలేదు.

పలువురు యు వకులతో కుటుంబ సభ్యులు కలిసి నేటికీ అడవిలో ఆచూకి కోసం గాలిస్తున్నారు. వ ర్షాలు బాగా కురుస్తుండమే కాకుండా గడ్డి ఏపుగా పెరగడంతో వెతకడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు.

ఎన్మన్‌బెట్లవాసికి వృక్షశాస్త్రంలో డాక్టరేట్

తమిళనాడు గవర్నర్ చేతులమీదుగా డాక్టరేట్ అందుకుంటున్న ఉదయ్‌కుమార్

కొల్లాపూర్, అక్టోబర్ 22 : మండలంలోని ఎన్మన్‌బెట్లకు చెందిన ఉదయ్‌కుమార్ మంగళవారం తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎస్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ కురుప్పస్వామి పర్యవేక్షణలో ఉదయ్‌కుమార్ తమిళనాడుకు చెందిన వృక్షజాతులపై పరిశోధన చేశారు. 2023 డిసెంబర్ 18న వృక్షజాతులపై పరిశోధన పూర్తి చేశారు. గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకోవడంపై తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

హామీలు అమలు చేయడంలో విఫలం

చార కొండ, అక్టోబర్ 22 : హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లానేత బాలస్వామి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, రైతు భరోసా గురించి ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రజలకు సాధ్యం కానీ అమలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో వెంకటయ్య, రాములు, ఎల్కశ్రీను పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **RAGHAVULU** S/o **MADHAVULU,** (Old Name) R/o H.No:4-100/9/C/2, Pochamma temple colony, Yenugonda, Mahabubnagar Town and Dist.T.G., Changed my name as **VADLA RAGHAVA CHARY** S/o **MADHAVULU**. (New Name)..

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఉపాధ్యాయులకు డీఏ, పీఆర్సీ అందజేయాలి

తాడూరు, అక్టోబరు 22 : ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ వెంటనే అందజేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. మండలంలోని మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు మొత్తం చెల్లించాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామాల్లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తపస్ సంఘం నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసనలు

తాడూరు : మేడిపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు

బల్మూర, అక్టోబర్ 22 : తెలంగాణ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీ, తదితర బిల్లులను కోరుతూ మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్న సమయంలో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లులను తక్షణమే పరిష్కారం చేయాలని ప్రభుతాన్ని కోరారు.

బల్మూరు : గట్టుతుమ్మెన్ పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు

విద్యుత్ లైన్‌మెన్‌కు తీవ్ర గాయాలు

చారకొండ, అక్టోబర్ 22 : మండలంలోని జూపల్లిలో మరమ్మతులు చేస్తుండగా విద్యుత్‌షాక్ తగిలి లైన్‌మెన్ అయాజ్‌ఖాన్‌కు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం చోటు చేసుకున్న ది. జూపల్లి సబ్‌స్టేషన్‌లో ఎల్‌సీ తీసుకొని అదే గ్రామంలో స్తంభంపై ఫేజ్ సంబంధిత మరమ్మతులు చేస్తుండగా, అదే సమయంలో మరోవ్యక్తి లింగారెడ్డిపల్లి లైన్‌కు ఎల్‌సీ తీసుకొని మరమ్మతు పూర్తి చేసుకొని ఎల్‌సీ క్లియర్ చేశాడు. దీంతో విద్యుత్ సరఫరా కావడంతో జూపల్లిలో స్తంభంపై మరమ్మతు చేస్తున్న అయాజ్‌ఖాన్‌కు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి స్తంభంపై కిందపడి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు లైన్ మెన్‌కు కల్వకుర్తి దవాఖానకు తరలించి మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌కు తరలించారు.

వివాహితను వేధించిన యువకుడికి జైలుశిక్ష

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 22 : జిల్లాలోని అచ్చంపేటకు చెందిన యువకుడు చౌడవోని సాయిరాం నాగర్‌కర్నూల్ మండలానికి చెందిన 27 ఏండ్ల వివాహితను వేధించిన ఘటనలో వారం రోజుల జైలుశిక్ష విధించినట్లు అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ తెలిపారు. వివిధ ఫోన్ నెంబర్లతో నిరంతరం వేధిస్తుండగా సదరు మహిళ షీటీమ్‌ను ఆశ్రయించిందని, లైంగిక వేధింపులుగా నిర్ధారించుకొని అతనిపై షీటీమ్ అధికారి విజయలక్ష్మి సిబ్బంది చొరవతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళవారం కోర్టులో హాజరుపర్చగా రెండోతరగతి న్యాయమూర్తి సాయిరాంకు వారం రోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్పీ వెల్లడించారు. గతంలో సాయిరాంపై ఈవ్‌టీజింగ్ కేసుఉందని, ఇది రెండో కేసు అన్నారు. మహిళలను వేధిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇసుక అక్రమరవాణా చేస్తే చర్యలు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 22 : అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుండూరు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ఇసుకట్రాక్టర్‌ను కల్వకుర్తి పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయండి

- అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 22 : విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని, పోలీసులతోపాటు షీటీమ్ సిబ్బంది అండగా ఉండగా ఉంటారని అదనపుఎస్పీ రామేశ్వర్ అన్నారు. ఎవరుఫిర్యాదు చేసినా గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆటకట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. మంగళవారం షీటీమ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ మండలం నాగనూలు కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, అధైర్య పడొద్దన్నారు. జిల్లాలో షీటీమ్ విస్తృతంగా పనిచేస్తుందని, బాధితులు 100 లేదా 8712657676 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత భరోసా సేవలు, ఫోక్సో చట్టం గురించి వివరించారు. సఖి సెంటర్ అడ్మిన్ సునీత సఖీ సేవలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గౌసియా, అధ్యాపకులు, విద్యార్థులు, షీటీమ్ సభ్యుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

నిర్ణీతకాలంలో పనులు పూర్తిచేయాలి

రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 22 : నిర్ణీతకాలంలో నాణ్యతగా పనులను అభివృద్ధి పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం సూచించారు. టీయూఎఫ్ ఐడీసీ నిధులతో కల్వకుర్తి పట్టణంలోని చేపట్టిన అభివృద్ధి పనులను 18వ వార్డులో మంగళవారం ఆయన పరిశీలించారు. పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ప్రాధాన్యతక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, కాలనీల్లో ఏవైన సమస్యలుంటే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు చెప్పారు. కార్యక్రమం లో వైస్‌చైర్మన్ షాహెద్, యాదయ్య, షకీల్, శేఖర్ శ్రీనూ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో అన్నదానం

అన్ని దానాలకన్నా అన్నదానం చాలా గొప్పదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, సీఐ నాగార్జున అన్నారు. మంగళవారం పట్టణంలోని గాంధీనగర్‌లో జేఎన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు అతిథులను సన్మానించారు.కార్యక్రమంలో వైస్‌చైర్మన్ షాహెద్, ఆనంద్‌కుమార్, ఎస్సై మాధవరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

నీటినాణ్యతలో పురోగతిని సాధించాలి

కోడేరు, అక్టోబర్ 22 : ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యత విషయంలో తగిన పురోగతి సాధించాలని మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రావు సూచించారు. కోడేరులోని రైతువేధిక భవనంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు లీకేజీలు, పరిశుభ్రత వంటి విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ సుధాకర్‌సింగ్, డీఈ మల్లేశ్వర్‌రావు, అంజద్‌పాషా, ఏఈ బాలరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈఈ శ్రీధర్‌రావు

మోటర్ల నిర్వహణపై వాటర్‌మెన్లకు శిక్షణ

తిమ్మాజిపేట, అక్టోబర్ 22 : మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి వ్యవస్థలో పనిచేస్తున్న వాటర్ మెన్‌లకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగురోజుల పాటు జరిగే ఈ శిక్షణలో మొదటిరోజు గ్రామాల్లో సింగిల్‌ఫేస్, త్రీఫేస్‌మోటర్ల నిర్వహణపై ఆర్‌డబ్ల్యూస్ ఆధికారి మద్దిలేటి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ ధర్మా నాయక్, వాటర్ మెన్లు పాల్గొన్నారు.

రాకొండలో పట్టపగలు చోరీ

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 22 : తెలకపల్లి మండలంలోని రాకొండలో మంగళవారం ఇంటి తాళాలు పగులగొట్టి నగదు, బంగారు వస్తువులు ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రాకొండకు చెందిన మల్లయ్య తన భార్యతో కలిసి ఉదయం తెలకపల్లికి వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళాలు పగుల గొట్టిబీరువాలోని రూ.15వేల నగదు, 2మాసాల బంగారు కమ్మలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తాళాలు పగులగొట్టి ఉన్న బీరువా

దీక్షను విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 22 : ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన డీఏ పీఆర్‌సీలను వెంటనే చెల్లించాలని కోరుతూ తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్మానుగ్రహ దీక్షను విజయవంతం చేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. మంగళవారం ఆయా జెడ్పీఉన్నత పాఠశాలలో పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అక్టోబర్28న తాసీల్దార్లకు వినతి, నవంబర్5న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా, నవంబర్ 23న చలో ఇందిరాపార్క్‌ను విజయవంతం చేయాలని కోరారు.

అయోడిన్ ఉప్పనే వాడాలి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని పీహెచ్‌సీలో ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలకు అయోడిన్ ఉప్పు వాడకంపై డాక్టర్ విజయ్‌కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాణ్యత లేని ఉప్పు ప్రజలు వాడటంవల్ల చర్మవ్యాధులతోపాటు జీర్ణక్రియ సక్రమంగా పనిచేయదని సూచించారు. ప్రతి కుటుంబం అయోడిన్ కలిగిన ఉప్పును వాడడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉండవన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, లక్ష్మినర్సిం హాగౌడ్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయం అభివృద్ధికి కృషి చేద్దాం

- ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి
- అమ్మవారికి ముక్కుపుడక వితరణ

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 22 : శ్రీశైల ఉత్తర ద్వారంగా బాసిల్లుతున్న ఉమా మహేశ్వరాలయ అభివృద్ధికి తనతో సహా పాలక మండలి సభ్యులందరు కృషి చేద్దామని పాలక మండలి ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఆలయ ఆవరణలో తొలి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి అనురాధ అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ.. వివిధ అభివృద్ధి పనులు, బుకింగ్ కౌంటింగ్ ఆన్ లైన్ సిస్టమ్ హైదారాబాద్, మౌలాలి వాస్తవ్యులు ఆపరాసు వైష్ణవి, విజయ భాస్కర్‌రావు కుటుంబసభ్యులు పద్మశ్రీ మంగళవారం అమ్మవారికి బంగారు ముక్కుపుడకను వితరణ చేశారు. అనంతరం అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. భోగమహేశ్వరం ఆలయ అభివృద్ధి పనులు, ఆలయానికి వచ్చే భక్తులకు వివిధ మార్గాలలో ప్రచారం బోర్డుల ఏర్పాటు పాలక మండలిలో చర్చించడం జరిగిందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు ఆలయానికి వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పిస్తామన్నారు. అదే విధంగా హైదరాబాద్‌లోని ముషీరాబాద్ వాస్తవ్యులు గోరుకంటి అరుణ్కుమ్, రాజ్‌కుమార్ ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి రూ.25వేలు అందజేశారు. అంతకుముందు బాలబ్రహ్మస్వామి పీఠాధిపతులు స్వామివారిని దర్శిం చుకొన్నారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, పవన్ కుమార్, మత్రు, వెంకటయ్య, సంబుశోభ, వెంకటరమణ పాల్గొన్నారు.

పాలక మండలి సభ్యులను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

నాన్‌టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

వెల్దండ, అక్టోబర్ 22 : మండలంలోని గుండాల సమీపంలో ఉన్న తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మహబూబ్‌నగర్ రీజియన్ తెలంగాణ గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వయ అధికారి కల్యాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాటరింగ్ అసిస్టెంట్ , హాస్టల్ మహిళ వార్డెన్ , ఎలక్ట్రీషియన్, ప్లంబర్ , కిచెన్ హెల్పర్, వంట సహాయకులు 2 చొప్పున 5 నాన్ టీచింగ్ పోస్టులకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిన ఈ నెల 23 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో దరఖాస్తు ఫారమ్ పొంది ఈ నెల 30న సాయంత్రం 4 గంటలల్లోగా పాఠశాలలో అందజేయాలన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

వెల్దండ, అక్టోబర్ 22 : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో చంద్రుడు అన్నారు. మంగళవారం మండలంలో కొత్త జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాల, పోతెపల్లి, లింగారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం కార్యక్రమంలో సీఆర్పీ ఆంజనేయులు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కోడేరు, అక్టోబర్ 22 : మండల కేంద్ర వైద్య కోడేరులోని మోడల్ పాఠశాలలో ఏఎన్ఎం ఖాళీ ఉన్నందునా అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి భాస్కర్ శర్మ మంగళవారం తెలిపారు. ఈ పోస్టుకు ఇంటర్మీడియెట్, ఏఎన్ఎం కోర్స్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఈనెల 23నుంచి 25వరకు ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

ఉప్పునుంతల, అక్టోబర్ 22 : మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై వెంకట్‌రెడ్డిని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్సైని సన్మానించి మండల ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఎస్సైని సన్మానించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రావు, అచ్చంపేట పాలశీత తీరణ కేంద్రం చైర్మన్ గోపాల్ డ్డి, నాయకులు కృష్ణయ్య, కొట్టే శ్రీను పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, అక్టోబర్ 22 : మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శంషుద్దీన్‌ను మంగళవారం బీఆర్ఎస్ నేత, మాజీ సింగిల్ విండో చైర్మన్ గజ్జియాదయ్య గౌడ్ఆధ్వర్యంలో మార్యాద పుర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గంటసాల, యాదయ్య గౌడ్, జానపండు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 22 : మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికి క్యాంప్ కార్యాలయంలో వినతి అందజేశారు. గ్రామంలో పోస్టాఫీస్ భవనం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నూతనంగా భవనాన్ని నిర్మించడానికి స్థలాన్ని కేటాయించాలని భవనాన్ని నిర్మించాలని కోరారు.

కేవీఎన్ రెడ్డి నియామకంపై హర్షం

వంగూరు, అక్టోబర్ 22 : మండలంలోని కొండా డ్డిపల్లికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కేవీఎన్ డ్డిని ప్రభుత్వం వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమించింది. దీంతో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. కేవీఎన్ రెడ్డికి వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా నియమించడంతో రంగాపూర్, చారకొండ సింగిల్ విండో చైర్మన్లు సురేందర్‌రెడ్డి, గురువయ్య గౌడ్‌తో పాటు నాయకులు పండిత్‌రావ్, కృష్ణారెడ్డి, పాండురంగా డ్డి, అల్వాల్ డ్డి, రాజ శేఖర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శిగా సుందర్

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 22 : టీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా కల్వకుర్తికి చెందిన సుందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం పాలమూరులో సత్యసాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గడ్డం శ్రీనివాస్, కృష్ణ, చైర్మన్ రాజయ్యల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సుందర్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

కొల్లాపూర్, అక్టోబర్ 22 : మండల పరిధిలోని ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం ఏఈవోలతో కలసి మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ పరిశీలించారు. వరిదేల, ఎల్లూరులో కంది, వరి పంటలు వర్షాల మూలంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థినులకు వైద్యపరీక్షలు

ఉప్పునుంతల, అక్టోబర్ 22 : మండల పరిధిలోని వెల్టూర్ సమీపంలో మహాత్మా జ్యోతిభా పూలే బాలికల పాఠశాలలో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. దగ్గు, జ్వరం, అలర్జి తదితర పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి స్వప్న, సూపర్ వైజర్ ప్రభావతి, ఫార్మసిస్ట్ కుమారచారి, సిబ్బంది నవ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుసేవలను సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, అక్టోబర్ 22 : బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎస్టీసీఎఫ్ఎల్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ డ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాయవరం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ర